ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 242
శుక్రవారం 07 మార్చి 2025
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ..





# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు [redacted] తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగుతోంది. కాగా, మాల, మాదిగ, డక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు. మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.



# మహిళా దినోత్సవం

## నాడు గుజరాత్‌కు ప్రధాని మోదీ..

### -లక్ష మందికి పైగా మహిళలతో భేటీ



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని నవ్‌సారీ జిల్లాలోని వంసి-బోర్సిలో 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమానికి హాజరవుతారు. 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమంలో 1.1 లక్షలకు పైగా మహిళలు పాల్గొంటారని అంచనా. దేశవ్యాప్తంగా కనీసం రెండు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంతో ప్రధానమంత్రి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడంలో సహాయపడటం ద్వారా వారిని సాధికారపరచడం 'లఖ్‌పతి దీదీ' పథకం తీసుకువచ్చింది మోదీ సర్కార్. ఈ కార్యక్రమం పోలీసింగ్ రంగంలో ఒక కొత్త మైలురాయిని సృష్టిస్తుంది. ఎందుకంటే శాంతిభద్రతల రక్షణతోపాటు అన్ని అంశాలను అలాగే కార్యక్రమ ఏర్పాట్లను మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 2,165 మంది మహిళా కానిస్టేబుళ్లు, 187 మంది మహిళా పిఐలు, 61 మంది మహిళా పిఎస్‌ఐలు, 19 మంది మహిళా డివైఎస్‌పిలు, 5 మంది మహిళా డిఎస్‌పిలు, ఒక మహిళా ఐజిపి, ఒక మహిళా ఎడిజిపి మొత్తం కార్యక్రమానికి బాధ్యత వహిస్తున్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ సజావుగా జరిగేలా చూస్తారు. ఈ కార్యక్రమాన్ని కేవలం మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్నారు. ప్రతి 2లో

## ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత

# ఎమ్మెల్సీ ఎన్నికలతో తేటతెల్లం

2



విద్యావంతులు, యువత బీజేపీ వైపే ఉన్నారు
ఈ విజయం బీజేపీకి తిరుగులేనిది
సేవ్ తెలంగాణ.. సపోర్టు నినాదంతో ముందుకెళ్తం
నేను తాత్కాలిక అధ్యక్షుడిని మాత్రమే
త్వరలో రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు
స్పష్టం చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## చెరువుల అభివృద్ధికి ఆటంకాలు

# తొలగిస్తాం

పరిసరాలను ఆహ్లాదంగా మార్చుతాం
కార్పొరేట్ సంస్థలు, స్థానికులు సహకారం అందాలి
పర్యాటక ఆకర్షణగా చెరువుల అభివృద్ధి
చెరువుల ఆక్రమణలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

చెరువుల అభివృద్ధిలో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. నగరంలో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులను అందించి చెరువుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే పరిసర ప్రాంతాల నివాసితుల్లో ఉన్నత వర్గాల వారు కూడా చేయూత 2లో


మాజీమంత్రి మల్లారెడ్డి పేరున్న స్టిక్కర్‌తో కారు

# బీభత్సం..

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

2

## ఏసీబీకి పట్టుబడ్డ చౌటుప్పల్ విద్యుత్ ఏడీ శ్యాంప్రసాద్



చౌటుప్పల్ - రోమింగ్ న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ విద్యుత్ ఏడీ కార్యాలయంపై గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడిచేసి ఓ పరిశ్రమ యజమాని నుండి రూ. 70వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రామ సమీపంలోని ఓ పరిశ్రమ యాజమాని నుండి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం విద్యుత్ ఏడీ శ్యాంప్రసాద్ రూ. 70వేలు లంచం తీసుకొని చూసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీజేపీలో కొత్త ఉత్తేజం..

ఆ ఎన్నికల్లోనూ పాగా వేసేందుకు ప్లాన్

2



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
07 మార్చి 2025





## ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికలతో తేటతెల్లం -కిషన్ రెడ్డి

**హైదరాబాద్ -రొమింగ్ న్యూస్ ప్రతినిధి**

ఉత్తర తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారని, ఈ విజయం తిరుగులేనిదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో సీఎం రేవంత్ రెడ్డికి అర్థమై ఉంటుందన్నారు. రాష్ట్రంలో పాలకులు మారినా పాలనలో ఏ మాత్రం మార్పు లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రజలకిచ్చిన వాగ్దానలను ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న సీఎం రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదని వ్యాఖ్యనించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏ స్థాయిలో ప్రజా వ్యతిరేకత ఉందో ఎమ్మెల్సీ ఎన్నికలతో తేటతెల్లమైందన్నారు. ప్రజలు ఇచ్చిన విజయంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. సేవ్ తెలంగాణ-సపోర్ట్ బీజేపీ... ఇక నుంచి తాము 'సేవ్ తెలంగాణ సపోర్ట్ బీజేపీ' నినాదంతో ముందుకెళ్తామని కిషన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని జోస్యం చెప్పారు. ఇకనైనా తెలంగాణ లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాకపోతే పరిస్థితులు దయనీయంగా మారే అవకాశం ఉందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండింటిని కైవసం చేసుకున్నామని.. తెలంగాణ యువత, టీచర్లు తమపై పూర్తి నమ్మకం ఉంచి తమ అభ్యర్థులను ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా గెలిపించడం సంతోషదాయకమని అన్నారు. తాను మళ్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసే ఛాన్స్ లేదని స్పష్టం చేశారు. త్వరలోనే తెలంగాణకు కొత్త అధ్యక్షుడు వస్తారని.. ప్రస్తుతం తను పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగానే కొనసాగుతున్నానని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

## మాజీమంత్రి మల్లారెడ్డి పేరున్న స్టిక్కర్‌తో కారు బీభత్సం..

**హైదరాబాద్ -రొమింగ్ న్యూస్ ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి రహదారిపై కారు అతివేగంతో బీభత్సం సృష్టించింది. ఆ కారుపై మాజీ మంత్రి, మేడ్చల్ %మీూ% మల్లారెడ్డి స్టిక్కర్ ఉండటం ఆసక్తిగా మారింది. ప్రగతినగర్ వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల రోడ్డులో ఫట్ పాత్ పై ఉన్న దుకాణాలను కారు ఢీకొట్టుకుంటూ వెళ్లింది. చివరికి చెరుకు రసం స్టాల్ ను ఢీకొట్టి ఆగిపోయింది కారు. ఈ ప్రమాదంలో షుగర్ కేన్ స్టాల్ పూర్తిగా ధ్వంసం అయింది. ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.చెరుకు రసం బండి చిరు వ్యాపారీ పాపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక దర్యాప్తు లో ఎంఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిగా గుర్తించారు. స్టూడెంట్ సుమారు 100 కి.మీ స్పీడ్ తో రాష్ డ్రైవింగ్ చేస్తూ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. అయితే ప్రమాదానికి గురైన కారుపై మాజీ మంత్రి మల్లారెడ్డి స్టిక్కర్ ఉండడం ఆసక్తిగా మారింది.కారు స్టిక్కర్‌పై ఎమ్మెల్యే స్టిక్కర్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్టిక్కర్ ఒరిజినలా? మాజీమంత్రి మల్లారెడ్డికి కారుకు ఏం సంబంధం? లేక అది ఫేక్ స్టిక్కరా అని తేల్చే పనిలో పడ్డారు పోలీసులు. ఈ ఒక్క కారుకే స్టిక్కర్ ఉందా లేక ఇతర కార్లకు కూడా వేసుకుని తీరుగుతున్నారా అని పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు.

## మహిళా దినోత్సవం నాడు గుజరాత్‌కు ప్రధాని మోదీ.. లక్ష మందికి పైగా మహిళలతో భేటీ

*మొదటి పేజీ తరువాయి*

సంవత్సరం, ప్రపంచం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన మహిళలను గౌరవిస్తుంటారు. లింగ సమానత్వం గురించి అవగాహన పెంచుతుందీ ఆ కార్యక్రమం. మహిళా సాధికారత, న్యాయాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను కూడా జరుపుకుంటుంది. మహిళల హక్కుల కోసం విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వాతంత్ర్యం, భద్రతను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా మహిళలను సాధికారపరచడంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది.ఎహిళా అభివృద్ధి అనే భావన నుండి మహిళా నేతృత్వంలోని అభివృద్ధి వైపు కదులుతూ, కేంద్ర ప్రభుత్వం తన సామాజిక-ఆర్థిక పురోగతిలో మహిళలను కేంద్రంగా ఉంచింది. మార్చి 8వ తేదీ శనివారం, భారత ప్రభుత్వం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 'మహిళా శక్తితో అభివృద్ధి చెందిన భారతదేశం' అనే థీమ్‌తో జాతీయ స్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. మహిళా, శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి, సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్, ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. యునిసెఫ్, యుఎన్ ఉమెన్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, అలాగే సాయుధ దళాలు, పోలీసులు మరియు వివిధ కీలక రంగాలకు చెందిన మహిళలు కూడా పాల్గొంటారు.

## చెరువుల అభివృద్ధికి ఆటంకాలు తొలగిస్తాం

*మొదటి పేజీ తరువాయి*

నందించాలన్నారు.నానక్‌రామ్ గూడలోని ఖాజాగూడ పెద్ద చెరువుతో పాటు.. నెక్నాంపూర్‌లోని ఇబ్రహీంబాగ్ చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖాజాగూడ చెరువు అభివృద్ధిలో తలెత్తిన ఇబ్బందులను ఈ సందర్భంగా అక్కడ పనులు చేపట్టిన ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా, దివ్యశ్రీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.అక్కడికక్కడే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి.. చెరువులోకి మురుగు నీరు చేరకుండా కాలువ డైవర్షన్ పనులు చేపట్టాలని సూచించారు.పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకునేలా ఈ చెరువు పరిసరాలను అభివృద్ధి చేయాలని.. ఇందుకు పర్యటకాభివృద్ధి సంస్థ కూడా భాగస్వామ్యం కావాలని.. పర్యటనలో ఉన్న ఆ సంస్థ ఏజీఎం వరప్రసాద్‌కు కమిషనర్ సూచించారు.నెక్నాంపూర్లోని ఇబ్రహీంబాగ్ చెరువు ఆక్రమణలను ఇటీవలే తొలగించామని.. ఇప్పటికే ఈ చెరువును కొన్ని సంస్థలు దత్తత తీసుకున్నాయని.. ఈ పనులు వేగంగా జరగాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు.దుర్గం చెరువు, ఖాజాగూడ చెరువు, మల్కం చెరువు, ఫిలింనగర్ చెరువుల నుంచి వరద నీరు ఇబ్రహీంబాగ్ చెరువుకు చెరేదని స్థానికులు, అధికారులు తెలిపారు. నివాస ప్రాంతాలు పెరిగిపోవడంతో ఈ చెరువులు, నాళాలు మురుగుతో నిండిపోయాయని స్థానికులు కమిషనర్‌కు చెప్పారు.మురుగు నీటిని డైవర్ట్ చేసి ఇబ్రహింబాగ్ చెరువును కాపాడలని స్థానికులు కమిషనర్‌ను కోరారు.

## బీజేపీలో కొత్త ఉత్తేజం.. ఆ ఎన్నికల్లోనూ పాగా వేసేందుకు ప్లాన్

**హైదరాబాద్ -రొమింగ్ న్యూస్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్తేజం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ వచ్చి చేరింది. ఈ జోష్‌తోనే రాబోయే ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛరిష్మా తెలంగాణలో వర్క్అవుట్ అయిందని కమలనాథులు అంటున్న మాట.ఇక అదే ఫార్ములాతో వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్లాన్ వేయాలని చేస్తోంది బీజేపీ. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు. కాగా.. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి.

## పోలీసుల ఔదార్యం.. ఇంటర్ విద్యార్థిని సకాలంలో పరీక్ష కేంద్రానికి తరలింపు



**జనగామ:** పోలీసులు అందరు క్రౌర్యంగా ఉండరని, వారిలో సైతం మానవత్వం ఉంటుందనే సంఘటనలు పలు మార్లు రుజువు అవుతుంటాయి. ఖాకీలంటే కాఠిన్యమే కాదు, కరుణను సైతం పంచుతారనే ఉదంతం జనగామలో చోటు చేసుకుంది. పోలీసులు సకాలంలో విద్యార్థినిని పరీక్ష కేంద్రానికి చేర్చి శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు హాజరు కావాల్సిన ఓ విద్యార్థినిజనగామ అర్బన్ పోలీసులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు.సునీత అనే ఫస్టియర్ విద్యార్థిని పొరపాటున తను పరీక్ష రాయాల్సిన సెంటర్‌కు బదులు మరొక సెంటర్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ప్రెస్టన్ కాలేజీ వద్ద విద్యార్థిని సునీత కంగారు పడుతున్న తీరును గమనించిన సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు సదరు విద్యార్థినిని సకాలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ సెంటర్ కు పోలీసు వాహనంలో చేర్చారు. పోలీసులు స్పందించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమైందిాగా, ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే సెంటర్‌లోకి అనుమతిస్తారు. విద్యార్థులు ఉదయం 8:45 గంటలలోపు సెంటర్‌లో ప్రవేశించడం ఉత్తమమని అధికారులు సూచించారు. ఆలస్యంగా వచ్చే వారిని అంటే 9:05 గంటల తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించరు. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండోభాష పేపర్-1కు పరీక్ష నిర్వహిస్తారు.గురువారం సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్‌లో 4,88,448 విద్యార్థులు, సెకండియర్‌లో 5,08,523 విద్యార్థుల చొప్పున 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. వీరిలో గతంలో ఫెయిలైన 67,735 మంది విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరుకాబోతున్నారు. పరీక్షల కోసం 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్కాడ్, 124 సిట్టింగ్ స్కాడ్‌లకు విధులు కేటాయించారు. ఇంటర్‌బోర్డు అబ్జర్వర్లను (పరిశీలకులు) సైతం రంగంలోకి దించనున్నది.

## తెలంగాణలో రాత్రిపూట తగ్గనున్న ఉష్ణోగ్రతలు.. రాబోయే 48 గంటలు కూల్ వెదర్



హైదరాబాద్: తెలంగాణలో మధ్యాహ్నం పూట ఎండలు చంపేస్తున్నాయి. అయితే రాబోయే 48 గంటలకు చెందిన ఓ గుడ్‌న్యూస్ వినిపించింది. రాబోయే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపుణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారనున్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు.హైదరాబాద్ నగర ప్రజలకు కూడా కొంత గుడ్‌న్యూస్ చెప్పారు. ఇవాళ్టి రాత్రి నుంచి హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు తెలిపారు. అయితే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హీట్ ఉన్నా.. ఉదయం పూట మాత్రం టెంపరేచర్లు తగ్గనున్నట్లు వెల్లడించారు. ఇక నగర శివార ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు చెప్పారు. ఉత్తర భారతం నుంచి అకస్మాత్తుగా వీస్తున్న చలిగాలుల వల్ల ఈ మార్పు ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ దిశగా ఆ శీతల గాలులు వీస్తున్నట్లు చెప్పారు. మార్చి 6, 7 తేదీల్లో.. ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల మధ్య ఉండనున్నాయి. ఇక మధ్యాహ్నం మాత్రం 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ ఉండనున్నది. మార్చి 5, 7 తేదీల్లో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. ఉదయం పూట 14 నుంచి 15 డిగ్రీల టెంపరేచర్ ఉండనున్నది. ఇక మార్చి 9వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు మండనున్నాయి.

## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ.. కారణం అదేనంటూ చర్చ..


**హైదరాబాద్ -రొమింగ్ న్యూస్ ప్రతినిధి**

సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా జానారెడ్డిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది.

## గంటకు 3,00,000 కిలోమీటర్లు

### 30-60 రోజుల్లోనే మార్స్‌కు!

### కాంతి వేగం కంటే స్పీడ్‌గా పయనించే రాకెట్ ఇంజిన్ అభివృద్ధి చేసిన రష్యా 2030 నాటికి అందుబాటులోకి





**మాస్కో:** రష్యా అద్భుతాన్ని ఆవిష్కరించింది. అంతరిక్ష పరిశోధనల్లో ఎంతగానో ఉపయోగపడే అత్యంత వేగవంతమైన రాకెట్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది. రష్యా ప్రభుత్వ సంస్థ న్యూక్లియర్ కార్పొరేషన్ రోసాటామ్ అభివృద్ధి చేసిన ప్లాస్మా ఎలక్ట్రిక్ రాకెట్ ఇంజిన్ గంటకు 3,13,822 కిలోమీటర్ల వేగంతో పయనిస్తుంది. ఇది కాంతి వేగం కంటే ఎక్కువ కావడం విశేషం. అత్యంత వేగంగా పయనించే ఈ రాకెట్ ఇంజిన్ భూమి నుంచి మార్స్ గ్రహానికి ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న మిషన్ల సాయంతో మార్స్‌కు వెళ్లాంటే సుమారు ఏడాది సమయం పడుతుండగా.. ప్లాస్మా ఎలక్ట్రిక్ రాకెట్ ఇంజిన్ సాయంతో 30-60 రోజుల్లోనే అంగారకుడిపైకి చేరుకోవచ్చు. ఇంధనాన్ని మండించడం ద్వారా పని చేసే సంప్రదాయ రసాయన రాకెట్ల వలె కాకుండా.. విద్యుత్తు క్షేత్రాన్ని ఉపయోగించి అయాన్లను వేగవంతం చేయడం ద్వారా ఈ ఇంజిన్ పని చేస్తుంది. హైడ్రోజన్ ఇంధన సాయంతో పని చేసే ఈ రాకెట్ ఇంజిన్ సుదీర్ఘ మిషన్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ ఇంకా అభివృద్ధి దశలోనే ఉన్నది. దీన్ని 2030 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని రోసాటామ్ ప్రణాళికలు రచిస్తున్నది. అయితే, ఈ ఇంజిన్‌కు కావాల్సిన ఇంధనాన్ని సమకూర్చడం ప్రతికూలంగా మారవచ్చు. అందుకోసం న్యూక్లియర్ రియాక్టర్ల అవసరం పడవచ్చు. భవిష్యత్తు పరిశోధనలకు కీలకం.. ఇటలీ, ఐరోపా సమాఖ్య కూడా ఇలాంటి హైప్రొపల్షన్ సిస్టమ్ అభివృద్ధిపై అధ్యయనం చేస్తున్నాయి. ఇలాంటి ప్లాస్మా ఇంజిన్లు భవిష్యత్తులో స్పేష్ మిషన్లకు కేంద్రంగా మారే అవకాశం ఉందని అంతరిక్ష నిపుణులు అంచనా వేస్తున్నారు. మార్స్‌తోపాటు సుదూర అంతరిక్ష పరిశోధనలకు ఇది కీలకం కావచ్చని భావిస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
07 మార్చి 2025





# ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక



**హైదరాబాద్, మార్చి 6:(రోమింగ్ న్యూస్):** ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో %్రా2 మరియు 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక ఘనంగా నిర్వహించారు. చిన్నారుల విద్యా ప్రస్థానంలో కీలక మైలురాయి అయిన ఈ వేడుకను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా శ్రీ ప్రభాకర్ గారు, (రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్) హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా చైర్మన్ లక్ష్మా రెడ్డి గారు (వైస్ చైర్మన్ మరియు %ు=ాహీూ% స్టేట్ అడ్వైజర్), డా. లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు (పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్) హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే డైరెక్టర్ శరద్ గారు, ప్రిన్సిపాల్ శర్మ గారు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వేడుకలో పాల్గొన్నారు. క్యాప్, గౌన్లతో మెరిసిపోతూ చిన్నారులు ఉల్లాసంగా ఆనందిస్తూ మిత్రులతో సందడి చేశారు. తమ పిల్లల ఆనందాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. %్రా%2 విద్యార్థులు 1వ తరగతికి, 5వ తరగతి విద్యార్థులు 6వ తరగతికి పదోన్నతి పొంది, కొత్త పాఠశాల దశకు అడుగుపెట్టారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల పురోగతిపై గర్వాన్ని వ్యక్తం చేసి, తల్లిదండ్రులకు వారి సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు కొత్త లక్ష్యాలను స్వీకరించాలని, ముక్కోణమైన విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని ప్రేరేపించారు. ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దుతూ, భవిష్యత్‌ను ధైర్యంగా ఎదుర్కొనేలా చేయడానికి నిబద్ధతతో ముందుకు సాగుతోంది.



## పొరపాట్లకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలి

### - అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత ఆఫీసర్లను యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. యాదగిరిగుట్టలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షల సరళిని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి ఎంతమంది విద్యార్థులు ఎగ్జామ్ కు అటెండ్ అయ్యారో సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఎగ్జామ్ సెంటర్ లో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున.. ఎక్కువ మొత్తంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను ప్రత్యేక పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతానికి తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కెసిఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

**రోమింగ్ న్యూస్: ప్రతినిధి- హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలలో బిజెపి అభ్యర్థులు , ఒక స్థానంలో పిఆర్ టి యు అభ్యర్థి గెలుపొందారు.. ఈ ఎన్నికలు కాంగ్రెస్ ,బిజెపి మధ్య జరగడం విశేషం.. బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికలకు దూరంగా ఉంది.. ఈ నేపథ్యంలో నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన పిఆర్ టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎర్రవల్లి నివాసంలో బిఆర్ ఎస్ అధినేతను కేసీఆర్‌ను కలిశారు. ఆయనకు పూలమొక్క ఇచ్చి అశీర్వాదం తీసుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన శ్రీపాల్ రెడ్డిని అభినందించారు.. ఉపాధ్యాయులు ఎంతో ఆశతో



# 'గోవర్ధనగిరిధారి'గా.. సింహవాహనంపై 'ఏకశిఖరవాసుడు'

### ఉదయం గోవర్ధనగిరిధారిగా, రాత్రి సింహవాహనంపై భక్తులకు లక్ష్మీనరసింహుడి దర్శనం



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** యాదాచలంలో రేపల్లె ఆవిష్కృతమైంది... రాత్రివేళ సింహ వాహనంలో లక్ష్మీ నరసింహుడు తరలివస్తుండగా భక్తులు జయ జయ ద్వానాలు చేస్తూ తమ జీవితాలు పుణీతమయ్యాయన్న సంతోషంలో తన్మయత్వం చెందారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం స్వామివారిని ఉదయం గోవర్ధనగిరిధారి అలంకారంలో, రాత్రి సింహ వాహనంపై ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఉదయం 10 గంటలకు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు.. రాత్రి 8:30 గంటలకు సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులను ఆనందపరవశుల్ని చేశారు. ఎడమ చేతి చిటికెల వేలుతో గోవర్ధనగిరిని ఎత్తి, కుడిచేత పిల్లనగ్రోవి పట్టుకుని ఉన్న స్వామివారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులను తన్మయపర్చారు. ముత్యాల హారాలు, వజ్ర వైఢూర్యాలు, బంగారు నగలు ధరించిన లక్ష్మీసమేత నారసింహుడు ప్రధానాలయ తిరువీధుల్లో విహరిస్తూ ధగధగ మెరిసిపోయారు. ఇక సాయంత్రం ఆలయంలో స్వామివారికి నిత్య ఆరాధనల అనంతరం.. స్వామివారిని రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, రాత్రి 8:30 గంటలకు సింహ వాహనంపై ప్రధానాలయ వీధుల్లో ఊరేగించారు. తర్వాత తూర్పు ద్వారం ఎదుట స్వామివారిని అధిష్ఠింపజేసి నారాయణుడి అవతార లీలలను భక్తులకు ఉపదేశించారు. లోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు ప్రవచించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ ఈవో భాస్కర్ రావు, చైర్మన్ నర్సింహమూర్తి, డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రమేష్ బాబు, రఘు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఎదుర్కోలు మహోత్సవం**

బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే ముఖ్య ఘట్టాలకు శుక్రవారంతో తెర లేవనుంది. ఉదయం 10 గంటలకు స్వామివారు జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. రాత్రి 7 గంటలకు స్వామివారిని ఆశ్వవాహనంపై ఊరేగించిన అనంతరం.. లక్ష్మీనరసింహుల ఎదుర్కోలు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం కొండపైన ప్రధానాలయం తూర్పు వైపున ఆలయ ఆఫీసర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక ఎదుర్కోలు మహోత్సవంలో అర్చకులు స్వామి అమ్మవార్ల తిరు కల్యాణానికి ముహూర్తం పెట్టనున్నారు.















ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
07 మార్చి 2025






# గుట్ట ఎస్.వీ.ఎన్‌లో

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...!!














యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:
యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్లో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సుమారు 200 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మొత్తం 40 క్లాసులలో తమ ప్రతిభా పాటవాలతో బోధన చేశారు.ఎస్.వీ.ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి, డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ లు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా.. ఉపాధ్యాయులుగా సమాజ నిర్మాతలుగా రాణించాలని పిలుపునిచ్చారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో ఎస్.వీ.ఎన్ మొదటి నుంచి గట్టి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. భారతీయ సాంప్రదాయాలను వచ్చే తరాలకు అందించడం కోసం కృషి చేస్తుందని చెప్పారు. విలువలతో కూడిన విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులను గౌరవించడం... తోటివారిపట్ల సహనశీలత కలిగి ఉండడం నేర్పిస్తున్నామని చెప్పారు. ఫలితంగా ప్రతి విద్యార్థి అత్యుత్తమ దేశ పౌరుడుగా తయారవుతున్నాడని అన్నారు. 29 సంవత్సరాలలో సాధించిన విజయాల స్ఫూర్తితో జూన్ నెలలో 30వ విద్యా సంవత్సరాన్ని ప్రారంభించడానికి సరికొత్త ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నదని చెప్పారు. మేధావుల ప్రోత్సాహం.. తల్లిదండ్రుల అండ అత్యుత్తమ విద్యలను అందించే ఉపాధ్యాయుల సహకారతో ఎస్.వీ.ఎన్ క్వాలిటీ ఎడ్యుకేషన్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని చెప్పారు.

**వండర్ కిడ్స్ ప్లే స్కూల్ లో అధునాతన హంగులు**

అధునాతన హంగులు ఉన్నాయని విద్యార్థుల ఉత్తమ భవితకు వండర్ కిడ్స్ ప్లే స్కూల్లో విద్యార్థులను చేర్పించి బంగారు భవితకు బాటలు వేయాలని పేరెంట్స్ కు ఎస్ వి ఎన్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ పిలుపునిచ్చారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విచ్చేసిన పేరెంట్స్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతో క్రియేటివిటీతో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ క్లాసులు సిద్ధం చేశామని చెప్పారు.ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులువిద్యార్థుల ఉపాధ్యాయులైన సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అకాడమిక్ డైరెక్టర్ లహరి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నది అదేవిధంగా ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించిన చింతకింది లహరిక ద్వితీయ బహుమతిని పొందింది. హెల్త్ మినిస్టర్‌బాధ్యతలు నిర్వహించిన మైథిలి తృతీయ బహుమతి చేసుకున్నది అదేవిధంగాపి ఈ టి భాగంలో ఫస్ట్ బి విఘ్నేశ్వర్,సెకండ్ శ్రీజ,ప్రైమరీ విభాగంలో ఫస్ట్ వశీకర్, సెకండ్ అభినయ్,ప్రైమరీ టీచర్ విభాగంలో సిహెచ్ భవ్యష్ ఫస్ట్,సెకండ్ శ్రీద,థర్డ్ జీ విగ్నిష్,కన్సోలేషన్ భావన,హయ్యర్ విభాగంలో ఫస్ట్ అభిను చారి, సెకండ్ హర్షవర్ధిని,థర్డ్ మణికంత, కన్సోలేషన్ జి. ఆశ్రిత లు గెలుపొందారు.








నా పేరు మైథిలి నేను ఈరోజు పాఠశాలలో జరిగిన స్వయం స్వపరిపాలన దినోత్సవం హెల్త్ మినిస్టర్ గా పాల్గొనడం జరిగింది. పాఠశాలలకు హెల్త్ కు సంబంధించిన అంశాలను అలాగే పాఠశాల వాతావరణము ఎలా ఉంటుంది అలాగే పిల్లలకు సంబంధించి భోజనశాల మరియు పాఠశాల వాతావరణం అన్ని శుభ్రంగా ఉన్నాయా లేవా పరిశీలించడం జరిగింది వాటితో పాటు పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు సూచనలను కూడా ఇవ్వడం జరిగింది వీటి ద్వారా పిల్లలకు ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయం గురించి నేను చర్చించాను వీటి ద్వారా విద్యార్థులు కూడా హెల్త్ మినిస్టర్ సంబంధించి ఎటువంటి అంశాలు ఉండాలని గురించి తెలుసుకున్నారు. హెల్త్ మినిస్టర్ పదవిలో నేను ఎన్నో కొత్త విషయాలను నేర్చుకోవడం జరిగింది



నా పేరు లహరి ఈరోజు పాఠశాలలో జరిగిన స్వయం స్వపరిపాలన దినోత్సవం నేను అకాడమిక్ డైరెక్టర్ గా పాల్గొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ వలన పాఠశాల ఈ విధంగా నడపాలో నాకు ఈరోజు అనుభవ పూర్వకంగా తెలిసింది మా పాఠశాలలో ఉండే ఉపాధ్యాయులు ఎటువంటి సాధన చేసి మమ్మల్ని మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తారు నాకు ఈ రోజు తెలిసి వచ్చింది.



నా పేరు సిహెచ్ లహరిక నేను ఈరోజు పాఠశాలలో జరిగిన స్వ పరిపాలన దినోత్సవం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొనడం జరిగింది ఒక ప్రధానోపాధ్యాయులుగా ఉంటూ పాఠశాలను ఏ విధంగా నడపాలి అలాగే పిల్లలు ఏ విధంగా ఉంటారు వారి పాఠశాలను ఏ విధంగా నేర్చుకుంటూ వెళ్తారు నాకు ఈ రోజు స్వతహాగా తెలిసి వచ్చింది దీని వలన నాకు అర్థమైంది అని అంటే ఒక ప్రధాన ఉపాధ్యాయుడికి ఎంత శ్రద్ధ ఓపిక సహనము అలాగే పిల్లలక ఎలా వారి భవిష్యత్తును మంచి మార్గదర్శకంగా ఎలా ఉండాలో చెప్పడం ఈరోజు అనుభవపూర్వకంగా తెలిసింది నాకు ఇందులో పాల్గొన్న కూడా ఎంతో ఆనందంగా అనిపించింది.







## వంతారాలో సింహం పిల్లలతో మోదీ



గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించిన విషయం తెలిసిందే. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు.ఇవాళ జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన స్కాన్‌లులు మొదలైన వాటితో కూడిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

## మహా రాజకీయాల్లో కాకరేపుతున్న సర్పంచ్ హత్య కేసు.. మంత్రి పదవికి ధనంజయ్ ముండే రాజీనామా



మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మంత్రివర్గంలోని కీలక నేత తన పదవికి రాజీనామా చేశారు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న ధనంజయ్ ముండే రిజైన్ చేశారు. సర్పంచ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో సీఎం ఫడ్నవీస్ సూచనల మేరకు ధనంజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆయన రాజీనామాను తాను ఆమోదించినట్లు సీఎం తెలిపారు. అనంతరం ఆ రాజీనామా పత్రాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపినట్లు మీడియాకు తెలిపారు. కాగా, బీడ్ సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్‌ను డిసెంబర్ 9న కొందరు దుండగులు కిడ్నాప్ చేసి హత్య చేశారు. ఈ హత్య స్థానిక రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ హత్య కేసులో మంత్రి ధనంజయ్ ముండే సహాయకుడు వాల్మిక్ కరాడ్ పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. దీంతో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీడ్ జిల్లా పోలీస్ స్టేషన్‌లో ఉన్న నిందితుడిని మంత్రికి అత్యంత సన్నిహితుడైన బాలాజీ తండాలే కలవడం చర్చకు దారితీసింది. ఈ ఘటన రాజకీయంగానూ వేడి పుట్టించింది. ఈ క్రమంలో ధనంజయ్‌పై ప్రతిపక్షాలతో పాటు పలువురు మహాయుతి నేతలు సైతం విమర్శలు చేస్తున్నారు. దర్యాప్తు అధికారులు, స్థానిక రాజకీయ నేతలు కుమ్మక్కయ్యారని ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) నేతలు ఆరోపిస్తున్నారు. దర్యాప్తులో పారదర్శకత కొరవడిందని, మంత్రి ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఫడ్నవీస్ మంత్రి ధనంజయ్‌ను రాజీనామా చేయమని కోరినట్లు తెలుస్తోంది. సీఎం సూచన మేరకు ధనంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం.

## రష్యాపై ఆంక్షలు ఎత్తివేసే దిశగా ట్రంప్ సర్కార్ అడుగులు



రష్యా – ఉక్రెయిన్ యుద్ధంలో ముందు నుంచీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. రష్యాపై ఇప్పుడు మరింత ప్రేమను చూపిస్తున్నారు. యుద్ధం ముగింపు మాత్రమే కాకుండా మాస్కోతో సంబంధాలను మరింత బలపరచుకోవాలని ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా రష్యాపై ఆంక్షలను ఎత్తివేసేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రపంచ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ ఆంక్షలను తొలగించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలిసింది. రష్యాకు చెందిన కొన్ని సంస్థలు, వ్యక్తులకు ఉపశమనం కల్పించే దిశగా ట్రంప్ సర్కార్ చర్యలు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను రూపొందించాలని విదేశీ వ్యవహారాలు, ట్రెజరీ మంత్రిత్వ శాఖలను వైట్ హౌస్ ఆదేశించినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. దీనిపై రష్యన్ ప్రతినిధులతో అమెరికా అధికారులు చర్చలు జరిపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు సమాచారం.

# బర్డ్‌ఫ్లూపై కలెక్టర్


బళ్లారి(బెంగళూరు): ఏవియన్ ఇన్‌ఫ్లూఎంజా (బర్డ్‌ఫ్లూ) అనేది పక్షుల్లో వైరస్ వల్లకలిగే వ్యాధి అని, ఇది అంటు వ్యాధి కాదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా అన్నారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణంగా చల్లని ప్రాంతాల నుంచి వలస పక్షులు సంతానోత్పత్తికి వచ్చినప్పుడు వాటి రెట్టలు, ఈకలు, నోరు, కళ్ల నుంచి వచ్చే స్రావాల ద్వారా వ్యాప్తి చెందే అవకాశంఉందని ఈ వ్యాధి పక్షులకు వ్యాపిస్తుందన్నారు.ప్రజలు మాంసం, గుడ్లను 70డిగ్రీల వద్ద కనీసం 30నిమిషాలు ఉడికించినప్పుడు వైరస్ నాశనం అవుతుందన్నారు. మాంసం, గుడ్లను బాగా ఉడికించి తినాలన్నారు. జిల్లాలో తొలిసారిగా ఫిబ్రవరి23న కురేకుప్ప పౌల్ట్రీ బ్రిడింగ్‌లో పెంచిన ఆసిల్, కావేరి జాతుల కోళ్లలో చికెన్ ఫ్లూ లక్షణాలు కనిపించాయి. కొన్ని చోట్ల చనిపోయాయి. చనిపోయిన కోళ్ల నమూలాలను తదుపరి పరీక్షల కోసం బెంగళూరు లోని ఐఏహెచ్ , వైబీహెచ్‌కి పంపారు. భోపాల్‌లోని ఐసీఏఆర్ నేషనల్ హై సెక్యూరిటీ యూనియన్ డీసీజ్ లాబోరేటరి నుంచి ధ్రువీకరించిన కేసు నివేధించబడిన తర్వాత బర్డ్‌ఫ్లూగా ప్రకటించారు. మార్గదర్శకాల ప్రకారం 2400 కోళ్లను శాస్త్రీయంగా పారేసినట్లు తెలిపారు. జిల్లాలోని కోళ్లు, బాతులు వలస పక్షులు అసాధారణంగా చనిపోతే వెంటనే సమీపంలోని పశువైద్య విభాగానికి సమాచారం ఇవ్వాలని జిల్లాపంచాయితీ ముఖ్యకార్యనిర్వహణాధికారి మహ్మద్ హరిస్ సుమేర్ అన్నారు. దరోజీ సరస్సు ప్రాంతానికి వివిధ రకాల పక్షులు వలస వస్తాయి. ఈ విషయాన్ని పర్యవేక్షిస్తున్నామని ఆయన అన్నారు

అధికారుల సూచనలు.. జిల్లాలో ఏవియస్ ఇన్‌ఫ్లూఎంజా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులను ఇప్పటికే ఆదేశించారు. కోళ్లలో ఏవైనా అసాధరణ మరణాలు కనిపిస్తే వెంటనే పశుసంవర్ధక శాఖకు తెలియజేయాలని గ్రామపంచాయితీత పరిధిలోని కోడి మాంసం గుడ్లు అమ్మకాల దుకాణాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను సక్రమంగా పారవేసేందుకు చర్యలు తీసుకోవాలని కోళ్లఫాంల యజమానులను ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పశు సంవర్ధక, పశువైద్య సేవల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హనుమంత నాయక్ కరబారి, అసిస్టెంట్ డైరెక్టర్ డా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రైవర్ వేధింపులు..

### చెప్పుతో కొట్టిన మాజీ సీఎం కుమార్తె



అస్సాం: అస్సాం మాజీ ముఖ్యమంత్రి ప్రఫుల్ల కుమార్ మహంత కుమార్తె తన ఇంట్లో పనిచేసే డ్రైవర్‌పై దాడి చేసింది. మద్యం మత్తులో సదరు డ్రైవర్ తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని, తనను మాటలతో దుర్భాషలాడాడని ఆమె ఆరోపించింది. ఈ మేరకు అతడిని చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియోలో.. సదరు వ్యక్తి ఆమె ముందు మోకరిల్లుతున్నట్లు కనిపిస్తుంది. తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ మహిళ.. డ్రైవర్‌ను చెప్పుతో కొడుతుంది. ఈ ఘటన డిస్పూర్ లోని ఎమ్మెల్యేల గెస్ట్‌హౌస్ లోపల జరిగినట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తి గత కొన్నేళ్లుగా తన తండ్రి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని ఆమె తెలిపింది. అయితే, నిత్యం మద్యం తాగి వచ్చి తనతో దురుసుగా ప్రవర్తించేవాడని ఆరోపించింది. ఈ విషయమై గతంలో అనేకసార్లు అతడిని హెచ్చరించినట్లు తెలిపింది. అయితే, సోమవారం రోజు అతడు ఫుల్‌గా తాగి వచ్చి తన డోర్ కొట్టాడని, అందుకే అతడికి ఈ విధంగా బుద్ధి చెప్పినట్లు మహంత కూతురు వివరించింది.

## కృష్ణా జలాల కోసం ఆంధ్రాకు తమిళనాడు అధికారులు..



చెన్నై: నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేలా కృష్ణ జలాల నిర్వహణ రుసుము చెల్లించేందుకు రాష్ట్ర అధికారులు త్వరలో ఆంధ్ర రాష్ట్రం వెళ్లనున్నారు. రాజధాని నగరం చెన్నై ప్రజల దాహార్తి తీర్చేలా నదీజలాల ఒప్పందంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రం కండలేరు డ్యాం నుంచి ప్రతి ఏడాది 12 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకు ఒప్పందం మేరకు నీటిని విడుదల చేసిన దాఖలాలు లేవు. 2023-24వ సంవత్సరంలో 2.41 టీఎంసీలు, 2024-25వ సంవత్సరంలో 2 టీఎంసీల నీరు మాత్రమే విడుదల చేశారు. ఈ నీటిని పొందేందుకు, ప్రతి ఏడాది నిర్వహణ రుసుముగా రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 4 టీఎంసీల నీరు వదలాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 టీఎంసీలు మాత్రమే అందింది.

మిగిలిన 2 టీఎంసీల నీరు పొందితే, నగర ప్రజలకు వేసవిలో అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా చేసే అవకాశముంది. అందువల్ల, ఆ నీటిని పొందేందుకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టింది. ఆ శాఖ అధికారుల బృందం త్వరలో ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లనుంది. ఆ సమయంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిర్వహణ రుసుము చెల్లించనున్నట్లు చెన్నై మండల జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.


## ఉత్తరాదిలో మూడో భాష ఏది..? కేంద్రానికి తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రశ్న



జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య ఒకరకంగా యుద్ధమే జరుగుతోంది. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. తమిళనాడు ప్రభుత్వం నిర్ణయంపై పలు వర్గాల నుంచి మద్దతు లభిస్తుండగా.. మరికొంతమంది వ్యతిరేకిస్తున్నారు. తమిళనాడులో విద్యార్థులకు మూడో భాషను నేర్చుకోవడానికి ఎందుకు అనుమతించడం లేదని కొందరు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. మూడు భాషల ఫార్ములాను తాను వ్యతిరేకిస్తున్నట్లు స్టాలిన్ మరోసారి స్పష్టం చేశారు.

'తమిళనాడు విద్యార్థులు మూడో భాషను నేర్చుకునేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ మమ్మిల్ని ప్రశ్నిస్తున్నారు. మరి ఉత్తరాదిలో మూడో భాషగా దేనిని నేర్పుతున్నారో మాత్రం చెప్పరెందుకు..?. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ మాత్రం మూడు భాషాలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముంది..?' అని కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని సీఎం స్టాలిన్ నిలదీశారు. త్రిభాషా సూత్రం ప్రకారం ఉత్తరాదిన ఏ భాష నేర్పిస్తున్నారో చెప్పాలని కేంద్రాన్ని స్టాలిన్ డిమాండ్ చేశారు. మరోవైపు, స్టాలిన్ కుమారుడు, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ సైతం ఇదే అంశంపై కేంద్రాన్ని నిలదీశారు. జాతీయ విద్యావిధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దుతోందని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. తాము మాత్రం ఎప్పటికీ జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయబోమని ఆయన తేల్చిచెప్పారు.

## విపశ్యన ధ్యానం కోర్సుకు వెళ్లనున్న కేజ్రీవాల్.. పదిరోజుల పాటూ అక్కడే..!



ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలకే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన 'విపశ్యన ధ్యానం కోర్సు'కు వెళ్లనున్నట్లు తెలిసింది. పది రోజుల పాటూ ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇందుకోసం ఆయన పంజాబ్‌లోని హొషియార్‌పుర్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మార్చి 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఆయన ధ్యాన కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలిసింది. కాగా, గతంలోనూ కేజ్రీ పది రోజులపాటూ విపశ్యన ధ్యానం చేసిన విషయం తెలిసిందే. 2023 డిసెంబర్‌లో హొషియార్‌పుర్‌లోని ధ్యాన కేంద్రంలోనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఆయన అక్కడికి వెళ్లనున్నారు. విపశ్యన మెడిటేషన్ అనేది పురాతన భారతీయ ధ్యాన పద్ధతి. ఇందులో అభ్యాసకులు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోడానికి కోర్సు పూర్తయ్యేవరకు పదిరోజుల పాటు ఎవరితో మాట్లాడకుండా ఉంటారు. అలాగే అభ్యాసన కేంద్రం నుంచి బయటకు రావడం అనేది ఉండదు. బయటివ్యక్తులకు ఇందులో ప్రవేశం ఉండదు. కాగా, కేజ్రీవాల్ చాలా కాలంగా విపశ్యన ధ్యాన సాధన చేస్తున్నారు. గతంలో బెంగళూరు, జైపూర్‌తోసహా అనేక ప్రాంతాల్లో ఆయన ధ్యానం సాధన చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
07 మార్చి 2025









**సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో శ్రీ లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. గురువారం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.**

**యాదాద్రి: - రోమింగ్ న్యూస్**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. రాత్రి సింహ వాహనంపై నరసింహుడు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. 'ఢిల్లీ'ని మించి జగన్ అవినీతి.. కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం స్వామివారు శ్రీకృష్ణ అలంకరణలో ప్రత్యేక సేవలు అందుకున్నారు. జగత్తులో మంచిని రక్షించి.. చెడును చెండాడి, చేసేది ఎవరైనా, చేయించేది నేనే అంటూ లోక జనులందరికీ జ్ఞానసంపదలు ప్రసాదించిన శ్రీ కృష్ణుడి అలంకరణలో నారసింహుడిని భక్తులు దర్శించి తరించారు. పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీనకుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమేషబాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేషగౌడ్, ధీరావత రామరావునాయక్, రాజనబాబు, వాసం వెంకటేశ్వర్లు, దాసోజు నరేష్, రాకేషరెడ్డి, ముద్దసాని నరేష్, వేముల వెంకటేశ, ఉద్యోగ పాల్గొన్నారు.పొన్న వాహనంపై చిలిపికృష్ణుడి చిద్విలాసం.. భక్తపారాయణుడు జగద్రక్షకుడు శ్రీ మహావిష్ణువు లోకకల్యాణం కోసం అవతరించిన అవతార రూపాల్లో లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో దివ్య వాహన సేవలు అందుకుంటున్నారు. బుధవారం రాత్రి స్వామి వారు పొన్నవాహన సేవపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్త జనులకు దర్శనమిచ్చారు. పొన్న చెట్టు నీడలో చిలిపి కృష్ణుడు చేసిన రాసలీలా వైభవాలు భాగవతంలో పేర్కొన్న రీతిలో వాహన సేవ ఆహ్లోదకరంగా నిర్వహించారు. పొన్నవృక్షంపై వాసుదేవ స్వరూపమని సకల భక్తులకు ఆశ్రయం కలిగించే వాహన సేవలో స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

## పులి సంచారం అంటూ వార్తలు.. నిర్ధారించని అధికారులు



**జయశంకర్ భూపాలపల్లి:** వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది. గోరుగత్తుపల్లి శివారులోని బొక్కిచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరుందుకున్నాయి. మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే క్లారిటీ ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది. అయితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించే లోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాద్యమాల్లో తెగ వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. అయితే ఈ వీడియోను చూసిన అటవీ శాఖ అధికారులు మాత్రం.. పులి సంచారాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పులి పాదముద్రలు గుర్తించాకే నిర్ధారిస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అయితే వీడియో తమ ఊరిదే అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కన్ఫామ్ చేస్తున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం నిర్ధారించడం లేదు. గత మూడు వారాలుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తోంది. భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్, కాటారం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తూ.. వరంగల్ జిల్లా నల్లబెల్లి, మహబూబాబాద్ జిల్లా గంగారం వరకు వెళ్లి అదే పులి తిరిగి వస్తోందన్నది అక్కడి వారు చెబుతున్నారు. పులి సంచారంపై స్థానికులు మాత్రం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో పులి సంచారం ఉంది, అటువైపు వెళ్లవద్దని డప్పు చాటింపు వేయిస్తున్నారు. అలాగే అడవిలోకి వెళ్లే రైతులు, పశువులకాపర్లు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## తాగునీటితో బైక్ క్లీనింగ్.. వ్యక్తికి జరిమానా



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్(%జీబఎశ్రీఱ ష్ట్రఱశ్రీశ్రీం%) ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరిశంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోర్డు సరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## టాస్క్ సంస్థకు నీతి ఆయోగ్ ప్రశంసలు ..
### మా కృషికి గుర్తింపు దక్కిందన్న కేటీఆర్



**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)కు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కాయి. ఈ సందర్భంలో నీతి ఆయోగ్ ప్రశంసలు తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మా ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. సోషల్ మీడియాలో నీతి ఆయోగ్ నివేదిక గురించి ప్రస్తావిస్తూ, టాస్క్ ద్వారా తెలంగాణ యువత, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాలను గుర్తు చేశారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో టాస్క్‌ను ప్రారంభించి, అనేక విజయాలు సాధించిందని కేటీఆర్ తెలిపారు. ముఖ్యంగా, టాస్క్ ద్వారా పారిశ్రామిక వర్గాలు, విద్యారంగం, ప్రభుత్వాలను కలుపుతూ, నాణ్యమైన మానవ వనరుల తయారీకి, శిక్షణకు టాస్క్ ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. టాస్క్ సాధించిన విజయాలను నీతి ఆయోగ్ తన నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించడం పట్ల కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ యువత కోసం స్కిల్లింగ్ రంగంలో చేసిన సేవకు దక్కిన గుర్తింపని ఆయన అభివర్ణించారు. గత పది సంవత్సరాలలో టాస్క్ సంస్థ అనేక గొప్ప విజయాలు సాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యంగా 761 కాలేజీల్లోని విద్యార్థులకు శిక్షణ ఇచ్చిందని, 9.84 లక్షల మంది విద్యార్థులకు, 18,650 మంది ఫ్యాకల్టీకి శిక్షణ అందించిందని ఆయన గుర్తు చేశారు. సుమారు 80 పారిశ్రామిక సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుని, 35 వేల మందికి పైగా విద్యార్థులు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని కేటీఆర్ తెలియజేశారు. నైపుణ్యవంతమైన తెలంగాణను ఏర్పాటు చేసే దిశగా టాస్క్ సంస్థ ఆవిర్భావం, దాని పనితీరు ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు.నీతి ఆయోగ్ ప్రశంసలు.. నీతి ఆయోగ్ తన నివేదికలో టాస్క్ యొక్క పనితీరును గొప్పగా ప్రశంసించింది. స్కిల్లింగ్ రంగంలో అందరికీ అవకాశాలు అందేలా, విద్యార్థులకు ఉద్యోగాలు అందేలా, నైపుణ్యం కల్పించేలా టాస్క్ గొప్పగా పని చేసిందని నివేదికలో తెలియజేసింది. ముఖ్యంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి టాస్క్ సంస్థ ద్వారా ఎంతగానో లబ్ధి చేకూరిందని పేర్కొంది. పారిశ్రామిక వర్గాల అవసరాలకు అనుగుణంగా టాస్క్ ఇచ్చిన శిక్షణ వల్ల విద్యార్థులు, యువత ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలిగారని, టాస్క్ యొక్క పనితీరును నీతి ఆయోగ్ అభినందించింది.

## ఇదే మీకు చివరి హెచ్చరిక..
## హమాస్‌కు ట్రంప్ వార్నింగ్



బందీల విడుదలకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హమాస్ గ్రూప్‌కు మరోసారి మాస్ వార్నింగ్ ఇచ్చారు. తమ చెరలో ఉన్న మిగిలిన బందీలను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే హమాస్ అంతు చేస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. ఇదే తన చివరి హెచ్చరిక అని పేర్కొన్నారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'మీ చెరలో ఉన్న బందీలందరినీ వెంటనే విడుదల చేయండి. అలాగే మీరు హత్య చేసిన వ్యక్తుల మృతదేహాలను తిరిగి అప్పగించండి. లేదంటే మీ అంతు చూస్తా. అందుకు ఇజ్రాయెల్‌కు కావాల్సిన ప్రతిదాన్ని పంపుతాను. నేను చెప్పింది చేయకుంటే.. ఒక్క హమాస్ సభ్యుడు కూడా మిగలడు. మీ చెరలో బందీలుగా ఉండి ఇటీవల విడుదలైన వారిని నేను కలిశాను. ఇదే మీకు చివరి హెచ్చరిక. గాజా ప్రజల కోసం అందమైన భవిష్యత్తు వేచి చూస్తోంది. మీరు ఆ ప్రాంతాన్ని విడిచిపెట్టండి' అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హమాస్‌కు ట్రంప్ ఇలా సీరియస్ వార్నింగ్ ఇవ్వడం ఇదేమీ మొదటిసారి కాదు. గతేడాది డిసెంబర్‌లో కూడా తీవ్రంగా హెచ్చరించారు. తాను అధ్యక్ష బాధ్యతలు చేపట్టకముందే హమాస్ ఉగ్రవాద సంస్థ చెరలో ఉన్న బందీలను విడిచిపెట్టాలని అల్టిమేటం జారీ చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. ఈలోపు బందీలను విడుదల చేయాలని తేల్చి చెప్పారు. లేదంటూ నరకం చూస్తారని, గతంలో ఎన్నడూ చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. ఆ తర్వాత కూడా పలుమార్లు ఇలా హమాస్‌కు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు.

## జైశంకర్ లండన్ పర్యటనలో భద్రతా వైఫల్యం..
### కేంద్ర మంత్రిపై దాడికి ఖలిస్థానీల యత్నం



భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్ పర్యటనలో భారీ భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయనపై ఖలిస్థానీ సానుభూతిపరులు దాడికి యత్నించడం కలకలం రేపుతోంది. కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలకలం సృష్టించారు. వెంటనే అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు.కాగా, జై శంకర్ ఈనెల 4న యూకే పర్యటకు వెళ్లిన విషయం తెలిసిందే. ఐదు రోజుల పర్యటనలో భాగంగా 9వ తేదీ వరకూ అక్కడే ఉండనున్నారు. ఈ నేపథ్యంలో పలు సమావేశాలకు హాజరవుతున్నారు. బుధవారం రాత్రి లండన్‌లోని ఛాథమ్ హౌస్‌లో నిర్వహించిన అధికారిక సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ముగించుకొని బయటకు వచ్చిన సమయంలో కొందరు ఖలిస్థానీ అనుకూల వ్యక్తులు దుశ్చర్యకు పాల్పడ్డారు. ఖలిస్థానీ జెండాలను ప్రదర్శిస్తూ భారత్, కేంద్ర మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ గుంపులోని ఓ వ్యక్తి భారత జెండాను చేత పట్టి మంత్రి కారుకు అత్యంత సమీపంలోకి దూసుకొచ్చాడు. జాతీయ జెండాను అవమానించేలా ప్రవర్తించాడు. అప్రమత్తమైన లండన్ పోలీసులు వారిని అడ్డుకున్నారు. కారువైపు దూసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## అయినా అదే తీరు.. మంత్రి మందలించినా మారని గాంధీ ఆస్పత్రి వైద్యులు




**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

గాంధీ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలస్యంగా వచ్చే డాక్టర్లు, ప్రొఫెసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా బుధవారం కూడా ఆస్పత్రిలో అదే పరిస్థితి కనిపించింది. ఓపీలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్లు, విభాగాధిపతుల తీరు మారలేదు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఓపీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఓపీలో కనిపించకపోవడంతో రోగులు పీజీ వైద్యులకు చూపించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.గైనిక్, కార్డియో, మెడిసిన్, జనరల్ ఓపీలో బుధవారం ప్రొఫెసర్లు కనిపించలేదు. స్వయానా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినా, వైద్యులు మారకపోవడం చర్చనీయాంశంగా మారింది. బయోమెట్రిక్ విధానాన్ని కూడా వైద్యులు సరిగా ఉపయోగించడం లేదు. కొందరు వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రి పనులు చూసుకుని తమకు ఖాళీ దొరికినప్పుడు గాంధీ ఆస్పత్రికి వస్తున్నారు. ఆయా విభాగాల అధిపతులు చాంబర్లకే పరిమితమవుతున్నారు.



# బిజినెస్




## నెలవారీ పొదుపు చేసే వాళ్లకి గుడ్ న్యూస్.. ఆ పోస్టాఫీస్ స్కీమ్ ద్వారా అదిరే రాబడి..!



భారతదేశంలోని పెట్టుబడిదారులకు నమ్మకమైన పెట్టుబడి ఎంపికలుగా పోస్టాఫీసు పథకాలు ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పొదుపు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో పోస్టాఫీసుల్లో చిన్న మొత్తాల పొదుపు పథకాలను ప్రారంభించింది. ఈ పథకాల్లో నెలవారీ పొదుపు చేసే వాళ్లకు రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అనువైనదని నిపుణులు చెబుతున్నారు. అయితే స్కీమ్‌లో రాబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) పథకం చిన్న నెలవారీ విరాళాల ద్వారా సంపదను పెంచుకోవడానికి ఒక గొప్ప మార్గం. కేవలం రూ. 100 కనీస డిపాజిట్‌తో ఈ స్కీమ్‌లో చేరవచ్చు. ఈ పథకంలో 6.7 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పెట్టుబడిపై హామీతో పాటు సురక్షితమైన రాబడిని వస్తుంది. పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ పథకం స్థిర రాబడితో కూడిన నమ్మకమైన పెట్టుబడి ఎంపిక. ఇది ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ ప్లాన్ చిన్న నెలవారీ డిపాజిట్లు చేయడం ద్వారా గణనీయమైన పొదుపులను కూడబెట్టుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ స్కీమ్‌లో నెలకు ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం.వివిధ నెలవారీ పెట్టుబడులపై రాబడిప్రతి నెలా రూ. 2000 పెట్టుబడి పెట్టడం 5 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 1,20,000 అవుతుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 1,42,732 వస్తుంది. అంటే ఈ స్కీమ్ ద్వారా పెట్టుబడిపై రూ. 22,732 మేర లాభం పొందవచ్చు. ప్రతి నెలా రూ. 3000 పెట్టుబడి పెట్టడం 5 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 1,80,000 అవతుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 2,14,097 వస్తుంది. లాభం రూ. 34,097 వస్తుంది. ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టడం ద్వారా ఐదు సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 3,00,000 అవతుంది. మెచ్యూరిటీ అనంతరం రూ. 3,56,830 పొందవచ్చు. ఈ స్కీమ్‌లో సంపాదించిన మొత్తం వడ్డీ రూ. 56,830గా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం అనేది కాలక్రమేణా తమ పొదుపును పెంచుకోవాలనుకునే వ్యక్తులకు సురక్షితమైన, క్రమశిక్షణ కలిగిన పెట్టుబడి ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. స్థిరమైన డిపాజిట్ ప్లాన్‌తో మీరు స్థిర వడ్డీ రేటు నుంచి ప్రయోజనం పొందుతూ గణనీయమైన రాబడిని పొందవచ్చు.

## 28 ఏళ్ళలో అతిపెద్ద పతనం..

### 5నెలల్లో రూ.91.13 లక్షల కోట్లు ఆవిరి..!



భారత స్టాక్ మార్కెట్ పతనం కారణంగా దేశ పెట్టుబడిదారులే కాదు, ప్రపంచ పెట్టుబడిదారులు కూడా ఆందోళన చెందుతున్నారు. నిజానికి, అక్టోబర్ నుండి మార్కెట్ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ దూకుడుకు కట్టడి సంకేతాలు కనిపించడం లేదు. ఫిబ్రవరి నెల కేవలం 28 రోజులు మాత్రమే అయినప్పటికీ, ఈ 28 రోజుల్లో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి దాదాపు రూ.41 లక్షల కోట్లు కోల్పోయారు. ఫిబ్రవరి చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం(ఫిబ్రవరి 28), భారత స్టాక్ మార్కెట్‌లో భారీ అమ్మకాలు కనిపించాయి. ఉదయం ట్రేడింగ్‌లోనే నిఫ్టీ, సెన్సెక్స్ తీవ్ర క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ 50 పాయింట్లు పడిపోయి 22,433 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై 400 పాయింట్లకు పైగా పడిపోయి, ఇంట్రాడే కనిష్ట స్థాయి 22,120ని తాకింది. అదే సమయంలో, సెన్సెక్స్ 74,201 స్థాయిలో ప్రారంభమైంది. తరువాత ఇంట్రాడేలో కనిష్ట స్థాయి 73,173 ను తాకింది. చివరికి 1,400 పాయింట్లకు పైగా క్షీణతను నమోదు చేసింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 48,437 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 48,078 కనిష్ట స్థాయిని తాకి 1.30 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో %దీూజు% మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి.ఈరోజు అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది.గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించినణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు.విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది.భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వేసవి ఉక్కపోత నుంచి త్వరగా రిలీఫ్ పొందడానికి ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



వేసవి కాలం మొదలవుతుందంటేనే పెరిగిన వేడి, చెమటలు, ఉక్కపోతలతో చాలా మంది ఇబ్బంది పడతారు. బయట ఎండ ఎంత ఎక్కువగా ఉంటే, ఒంట్లోనూ అంతే వేడి పెరుగుతుంది. దీనివల్ల అలసట, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఒంట్లో చల్లదనం పెరిగి వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.వేసవి ఇంకా పూర్తిగా రాకముందే ఎండలు మండిపోతున్నాయి. బయటకు వెళ్లగానే ఒంట్లో వేడి పెరిగి చెమటలు కారిపోతున్నాయి. ఒక్కసారి వేడికి గురైతే మళ్ళీ కూల్ అవ్వడం కష్టం అవుతోంది. ఇంట్లో ఉన్నా ఉక్కపోతగా అనిపిస్తుంది. ఇలాంటివి అన్ని సహజమే కానీ కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఈ వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.ఎండలో కాసేపు ఉన్నా శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. దీంతో అలసట, నీరసం, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కాబట్టి శరీరాన్ని చల్లగా ఉంచేందుకు నీటిని ఎక్కువగా తాగాలి. కేవలం నీరు కాకుండా మజ్జిగ, అంబలి, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం లాంటి ద్రవాలను తాగితే ఒంట్లో తేమ తగ్గకుండా ఉంటుంది.ఒంట్లో వేడి ఎక్కువగా అనిపిస్తున్నప్పుడు చల్లని నీటితో ముఖం, చేతులు, కాళ్ళను కడుక్కోవడం మంచిది. మరీ ఎక్కువ వేడి అనిపిస్తే మెడ, నుదురు, ఛాతీ వంటి ప్రాంతాల్లో ఐస్ లేదా చల్లటి నీటితో తడి బట్ట వేసుకోవచ్చు. కానీ ఎండలో చాలా టైమ్ గడిపి వెంటనే ఇలా చేయకూడదు. కొంత సేపటి తర్వాత ఇలా చేయాలి.వేసవి సమయంలో ఎక్కువగా చెమటలు పడితే వడదెబ్బ తగిలే అవకాశముంది. కాబట్టి హీట్ జనరేట్ చేసే మసాలా ఫుడ్స్, చాలా స్పైసీ ఐటమ్స్ తక్కువగా తీసుకోవాలి. ఎక్కువగా తేలికపాటి, నీరు ఎక్కువగా ఉండే పదార్థాలు తినాలి. ముఖ్యంగా పొడిబారిన ఆహారం తక్కువగా తీసుకోవాలి.వేసవిలో చాలా మందికి శరీరశ్రమ కష్టంగా అనిపిస్తుంది. కానీ పూర్తిగా వ్యాయామం మానేయకూడదు. ఉదయం లేదా సాయంత్రం వాకింగ్, యోగా లాంటివి చేస్తే ఒంట్లో వేడి పెరగకుండా కంట్రోల్ అవుతుంది. కానీ భారం ఎక్కువగా ఉండే ఎక్సర్‌సైజ్‌లు తగ్గించడం మంచిది.వేసవిలో ఒంట్లో వేడి తగ్గాలంటే వదులుగా ఉండే, గాలి ఆడేలా ఉండే బట్టలు ధరించాలి. కాటన్, లినెన్ లాంటి సహజమైన ఫ్యాబ్రిక్స్ బెస్ట్ ఆప్షన్. నైలాన్, పాలిస్టర్ లాంటి సింథటిక్ బట్టలు చెమటను ఎక్కువగా గ్రహించి అసౌకర్యంగా అనిపిస్తాయి. కాబట్టి వీటిని పూర్తిగా నివారించాలి. ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. నీరు ఎక్కువ తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, వ్యాయామం తగ్గించడం, సరైన బట్టలు ఎంపిక చేసుకోవడం ద్వారా వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలు పాటిస్తే ఎండల్లోనూ ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా ఉండొచ్చు.

## ఖాళీ కడుపుతో వేప నీరు తాగితే శరీరంలో ఇన్ని మార్పులా..?



ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకుల నీటిని తీసుకోవటం వల్ల వైరల్, బ్యాక్టీరియా వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేత ఆకుల వేప రసంలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. వేప గింజలలో ఒక క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టు, చర్మానికి హాని కలిగించే పరాన్నజీవులకు వ్యతిరేకంగా పోరాడుతుంది.వేప ఒక ఔషధ మూలిక. ఆయుర్వేదంలో ఉపయోగించే ప్రసిద్ధ పదార్థాలలో వేప కూడా ఒకటి. ఆయుర్వేదంలో వేప చెట్టులోని ఆకులు, పండ్లు, నూనె, వేర్లు, బెరడు, వేప రసం వంటి ప్రతి భాగాన్ని ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. అయితే, వేప ఆకుల నీటితో కలిగే లాభాలు చాలా మందికి తెలియకపోవచ్చు..ఉదయం లేవగానే ఈ తాజా వేప రసాన్ని తాగడం వల్ల జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వేప నీరు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాము.ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకుల నీటిని తీసుకోవటం వల్ల వైరల్, బ్యాక్టీరియా వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేత ఆకుల వేప రసంలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. వేప గింజలలో ఒక క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టు, చర్మానికి హాని కలిగించే పరాన్నజీవులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వేప ఆకు పదార్థాలు లేదా రసం గాయాలను నయం చేయడానికి దోహదపడతాయి. వేప పుల్లలతో దంతాలను తోముకుంటుంటే అది నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందుకోసం ఒక 10 తాజా లేత వేప ఆకులను తీసుకుని శుభ్రం చేసుకోవాలి.. వాటిని కావాల్సిన నీటిలో వేసుకుని 5 నిమిషాలు నానబెట్టి ఆ తర్వాత వాటిని వడగట్టుకుంటే వేప నీరు సిద్ధమవుతుంది.

## చెప్పులు లేకుండా నడిస్తే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు.. ఆ సమస్యలు దూరం..

చెప్పులు లేకుండా నడవడాన్ని ఎర్తింగ్ అని కూడా పిలుస్తారు. మన దేశంలో ఎప్పటినుంచో ఈ విధానంపై ప్రజల్లో అవగాహన ఉంది. అయితే, ఇటీవల పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి డాక్టర్లు కూడా దీనినే సూచిస్తుండటంతో మరోసారి పాపులర్ గా మారింది. ఉదయాన్నే లేలేత సూర్యకిరణాల మధ్య పచ్చిక బయళ్ల మధ్య నడవడం కొందరికి అలవాటు ఉంటుంది. ఇది కేవలం ఆహ్లాదం కోసం మాత్రమే కాదు.. దీని వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కోరుకునే వారు ఎవరైనా ఎర్తింగ్ పద్ధతిని ఫాలో అవ్వచ్చని నిపుణులు హైలైట్ చెప్తున్నారు. మానవులు రక్షణ కోసం సుమారు 40,000 సంవత్సరాల క్రితం బూట్లు ధరించడం ప్రారంభించారు. అప్పటి నుండి బూట్లు వంపులు ఉన్న చెప్పులు, సపోర్ట్ ఇచ్చేవి, కంఫర్ట్ ఇచ్చేవి ఇలా రకరకాల డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంట్లో కూడా చెప్పులేసుకుని తిరిగే రోజులు వచ్చాయి. కానీ ఆధునిక పాదరక్షలు మితిమీరిన మద్దతును కలిగి ఉండటం వల్ల పాదాల కండరాలను ఇవి బలహీనపరిచే అవకాశం ఉందని కొందరు నమ్ముతారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల గుర్తించదగిన ప్రయోజనాలు ఉన్నట్టు కొన్ని పరిశోధనల్లో తేల్చారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.. పాదాలు స్ట్రాంగ్ గా మారతాయి..చెప్పులు లేకుండా నడిచే పిల్లలలో తరచుగా బూట్లు ధరించే వారితో పోలిస్తే బలమైన పాదాలు ఉంటాయి. పెద్దలకు, ముఖ్యంగా వృద్ధులకు, పాదాల కండరాలను బలోపేతం చేయడం వల్ల కింద పడిపోకుండా సంరక్షించవచ్చు. 2021 అధ్యయనంలో సపోర్టివ్ ఫుట్‌వేర్ నుండి మినిమల్ ఫుట్‌వేర్‌కు మారిన పెద్దలు ఆరు నెలల్లో పాదాల బలం 57 శాతం పెరిగిందని వెల్లడించిందని కోల్‌కతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌కు చెందిన వైద్య నిపుణుల పేర్కొంటున్నారు.పాదాలపై ఒత్తిడి తగ్గుతుంది..బూట్లు లేకుండా నడవడం వల్ల పాదాలను ఎన్నో రకాలుగా కదిలించే వీలు కలుగుతుంది. ఇది పాదాల మెకానిజంను మెరుగుపరుస్తుంది. పాదాల్లో ఉండే కొన్ని రకాల వైకల్యాలను తగ్గిస్తుంది. నడకలో ఉండే లోపాలను కూడా దీని ద్వారా మార్చుకోగలరు. చెప్పులు ధరించడానికి అలవాటుపడిన వారు మొదట్లో చెప్పులు లేకుండా నడిచేటప్పుడు పాదాలు కాస్త అసౌకర్యానికి గురికావచ్చు.. మెల్లిమెల్లిగా దీనిని అలవాటు చేసుకోవచ్చు.పోశ్చర్ కరెక్షన్..చెప్పులు లేకుండా రోజులో కాసేపు నడవడం వల్ల పాదాల కండరాలు, నరాలు బలంగా అవుతాయి. పాదాల గాయాల ప్రమాదం లేకుండా కండరాలను బలోపేతం చేయడం, సమతుల్యతను మెరుగుపరచడం వంటివి చేస్తాయి.ఇవీ సైడ్ ఎఫెక్ట్స్..కార్పెట్ వేసిన ఉపరితలాలపై ఇంటి లోపల చెప్పులు లేకుండా నడవడం సాధారణంగానే సురక్షితం. కానీ గట్టిగా, సాఫ్ట్ గా ఉండే ఫ్లోర్ మీద అంత సేఫ్ కాదు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో చెప్పులు లేకుండా నడవడం వల్ల కోతలు, ఇన్ఫెక్షన్లు (ఉదా. అరికాలి మొటిమలు, అథ్లెట్స్ ఫుట్) వడదెబ్బ వంటి ప్రమాదాలు ఉంటాయి. మధుమేహం లేదా న్యూరోపతి ఉన్నవారికి గాయాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చెప్పులు లేకుండా నడవడం వీరికి అంత మంచిది కాదు.



# సౌత్‌లో సెట్స్ పైనున్న లేడీ ఓరియెంటెడ్ సినిమాలివే!






ప్రస్తుతం సౌత్‌లో పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో కొన్ని సినిమాలను స్టార్ హీరోయిన్లు చేస్తుంటే మరికొన్ని ఓ మోస్తరు క్రేజ్ ఉన్న వారు చేస్తున్నారు. ప్రస్తుతం సౌత్‌లో పలు లేడీ ఓరియెంటెడ్ సినిమాలు సెట్స్ పై ఉన్నాయి. వాటిలో కొన్ని సినిమాలను స్టార్ హీరోయిన్లు చేస్తుంటే మరికొన్ని ఓ మోస్తరు క్రేజ్ ఉన్న వారు చేస్తు న్నారు. మొత్తానికి ఒక్కో సమస్యపై ఒక్కొకరు పోరాడటానికి హీరోయిన్లు రెడీ అయిపోయారు. వాటిలో మొద టిగా టాలీవుడ్ స్వీటీ అనుష్క నటిస్తున్న ఘాటీ మూవీ ఉంది. క్రిష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. అరుంధతి, రుద్రమదేవి, పంచాక్షరి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ప్రేక్షకుల్నిఆకట్టుకున్న స్వీటీ ఇప్పుడు ఘాటీతో ఆడియన్స్ ముందుకు రానుంది. బిజినెస్ లో ఎదుగుతున్న మహిళను కొందరు కావాలని ఓ కుట్రలో ఇరికిస్తే, ఆ కుట్ర నుంచి బయటడి శత్రువలను అంతం చేసి, ఎలా ఆ బిజినెస్ కు రాణిగా మారిందనే నేపథ్యంలో ఈ సినిమా కథ ఉండనుందని టాక్ వినిపిస్తుంది. ఇక సమంత లీడ్ రోల్ లో సొంత బ్యానర్ లో చేస్తున్న సినిమా మా ఇంటి బంగారం. ఓ ఇల్లాలు కొన్ని అనుకోని కారణాల వల్ల గన్ పట్టుకోవాల్సి వస్తుంది. అసలు ఆమెకు ఎదురైన సమస్యలేంటనేది మూవీలోనే చూడాలి. అయితే అనౌన్స్‌మెంట్ తర్వాత ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇప్పటివరకు రాలేదు. డాఫ్నే ష్మోన్ దర్శకత్వంలో శృతి హాసన్ ప్రధాన పాత్రలో రూపొందిన ఇంటర్నేషనల్ మూవీ ది ఐ. వేరే దేశానికి వెళ్లిన తన భర్త చనిపోయాడని తెలుసుకుని అతని అంత్యక్రియలకు అక్కడకు వెళ్లిన భార్యకు కొన్ని షాకింగ్ విషయాలు తెలియడంతో తన భర్త బతికి ఉన్నాడేమో అనే డౌట్ వస్తుంది. ఆ తర్వాత ఆమెకు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయనే నేపథ్యంలో ఈ సినిమా ఉండనున్నట్టు తెలుస్తోంది. ఇక ఊరి కోసం నాగ సాధువు ఎలాంటి సాహసాలు చేసిందనే నేపథ్యంలో తమన్నా చేసిన ఓదెల2 రూపొందుతుంటే, ఓ సాధారణ అమ్మాయి హ్యాండ్ బ్యాగ్ లో కత్తి, బాంబు, తుపాకులు పెట్టుకుని తిరిగే కథతో కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా తెరకెక్కుతుంది. విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న రష్మిక కూడా లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తోంది. ప్రేమలో పడకూడదనుకుంటూనే లవ్ చేసే ఓ కాలేజ్ స్టూడెంట్ కథతో ది గర్ల్‌ఫ్రెండ్ అనే సినిమాతో పాటూ, రెయిన్ బో అనే మరో లేడీ ఓరియెంటెడ్ సినిమా కూడా చేస్తుంది రష్మిక. ఊరి సంప్రదాయం, ఆచారం, కట్టుబాట్లు కోసం ఓ అమ్మాయి చేసే సాహసాల ప్రయాణంగా అనుపమ చేస్తున్న పరదా తెరకెక్కుతుంది. ఈ మూవీలో ఓ సామాజిక అంశాన్ని చాలా స్ట్రాంగ్ గా చెప్పనున్నట్టు తెలుస్తోంది. హ్యాపీ బర్త్ డే తర్వాత మెగా కోడలు లావణ్య త్రిపాఠి చేస్తున్న ఉమెన్ సెంట్రిక్ మూవీ సతీ లీలావతి. రీసెంట్ గా మొదలైన ఈ సినిమా ఏ జానర్ లో ఎలాంటి బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కనుందనేది తెలియాల్సి ఉంది. బూమరాంగ్ అనే మూవీలో సైకో కిల్లర్ నుంచి ఓ యువతి ఎలా తప్పించుకుందనే కథలో అనూ ఇమ్మాన్యుయేల్ నటిస్తుంది. పెళ్లైన ఓ యువతి తన ప్రాబ్లమ్స్ ను తానే ఎలా సాల్వ్ చేసుకుందనే కథ ద్వారా వరలక్ష్మీ శరత్ కుమార్ చూపించనుండగా, అన్ని రంగాల్లో ఆడపిల్లలు ఎదిగేందుకు సహకరించాలి, సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించాలనే అంశాలతో రూపొందుతున్న సినిమా నారి. సీనియర్ నటి ఆమని ఈ సినిమాలో లీడ్ రోల్ చేస్తోంది. ఇవి కాక మరికొన్ని లేడీ ఓరియెంటెడ్ సినిమాలు సౌత్ లో సెట్స్ పై ఉన్నాయి.





# రష్మికని నేను అలా అనలేదు బాబోయ్



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఐశ్వర్య రాజేష్ పై విమర్శలు చేస్తున్నారు. నీవెంత నీ స్థాయి ఎంత అంటూ రష్మిక అభిమానులు ఓ రేంజ్ లో సోషల్ మీడియా ద్వారా ఐశ్వర్య రాజేష్ పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. దాంతో ఐశ్వర్య రాజేష్ టీమ్ నుండి ఒక స్పష్టత వచ్చింది. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే... వరుసగా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్న ఐశ్వర్య రాజేష్ త్వరలో ఫర్హాన అనే సినిమాను చేసింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా హైదరాబాద్ లో ఒక మీడియా సమావేశంలో ఐశ్వర్య రాజేష్ పాల్గొంది. ఆ సందర్భంగా ఐశ్వర్య రాజేష్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఫర్హాన సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియాతో మాట్లాడిన సందర్భంగా పుష్ప సినిమాలోని శ్రీవల్లి పాత్రకు తాను బాగా సెట్ అవుతాను అని నా అభిప్రాయం అన్నట్లుగా ఐశ్వర్య రాజేష్ వ్యాఖ్యలు చేసింది. ఆ వ్యాఖ్యలను కొందరు కావాలని పుష్ప సినిమా లో రష్మిక కంటే కూడా తాను బాగా చేసేదాన్ని అంటూ వ్యాఖ్యలు చేసింది అంటూ ఐశ్వర్య రాజేష్ ను టార్గెట్ చేయడం జరిగింది. నిజంగానే రష్మికని ఐశ్వర్య రాజేష్ అంతటి మాట అనేసిందా అంటూ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఐశ్వర్య రాజేష్ పై ట్రోల్స్ చేయడం మొదలు పెట్టారు. దాంతో ఐశ్వర్య రాజేష్ టీమ్ నుండి ఒక నోట్ వచ్చింది. అందులో ఐశ్వర్య రాజేష్ ఆ మీడియా సమావేశంలో అసలు రష్మిక మందన్నా ను అవమానించినట్లుగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పుష్ప లోని శ్రీవల్లి పాత్ర తనకు బాగా సెట్ అవుతుందని భావించింది కానీ అంతకు మించి ఏమీ లేదు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. రష్మిక మందన్నా ను అవమానించినట్లుగా ఎలా అవుతుందని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. కొందరు కావాలని ఐశ్వర్య రాజేష్ ను టార్గెట్ చేస్తున్నట్లుగా అనిపిస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వివాదం విషయంలో మరీ ఆలస్యం చేయకుండా ఐశ్వర్య రాజేష్ టీమ్ నుంచి క్లారిటీ రావడంతో మరింత దూరం ఈ గొడవ వెళ్లకుండా ఉండి పోయింది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో రష్మిక మందన్నా అభిమానుల ట్రోల్స్ ఇకనైనా ఆగుతాయేమో చూడాలి.



# నాని ఊచకోత..

## ఈసారి రాజుగారికి కలిసొచ్చేనా?

నాని హీరోగా తెరకెక్కుతున్న హిట్ 3 పై మంచి బజ్ క్రియేట్ అయింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో, ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాకు దర్శకుడు శైలేష్ కొలనూ తన మార్క్ టేకింగ్‌తో ఆసక్తికరమైన మూడ్ సెట్ చేశాడు. ముఖ్యంగా, ఈసారి నాని పాత్ర మరింత ఇన్టెన్స్‌గా ఉంటుందని విలన్స్ ను ఊచకోత కోయనున్నట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉండేలా కనిపిస్తోంది. థియేట్రికల్ డీల్స్ విషయంలో ముందుగానే దిల్ రాజు ముందంజ వేశారని సమాచారం. దిల్ రాజు గతంలో సరిపోదా శనివారం సినిమా తెలుగు రాష్ట్రాల హక్కుల్ని 30 కోట్లకు కొనుగోలు చేసినప్ప టికీ, అనుకున్నంత లాభాలు మాత్రం రాలేదు. బాక్సాఫీస్ వద్ద సినిమా డీసెంట్ రన్ ఇచ్చినా, పెట్టుబడి తిరిగి వచ్చాక కేవలం 2-3 కోట్ల మేరే లాభం తెచ్చిపెట్టింది. ఇక ఇప్పుడు హిట్ 3 టీజర్‌ను బట్టి చూస్తే, ఈ సినిమా అంచనాలు మరింత పెరిగాయి. దిల్ రాజు ముందుగానే నాని, వాల్ పోస్టర్ సినిమాతో చర్చించి రెండు తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. హిట్ 3లో నాని పాత్ర ఒక పవర్‌ఫుల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మొదటి రెండు పార్ట్‌ల కంటే ఎక్కువ యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండన ున్నాయట. ఈ సారి ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో 30 కోట్ల కంటే ఎక్కువ బిజినెస్ అవ్వొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే, ఈ బిజినెస్ దిల్ రాజుకు ఎంత వరకు లాభాలు తెస్తుందో చూడాలిముందుగానే నాని, వాల్ పోస్టర్ సినిమాతో చర్చించి రెండు తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. హిట్ 3లో నాని పాత్ర ఒక పవర్‌ఫుల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మొదటి రెండు పార్ట్‌ల కంటే ఎక్కువ యాక్షన్, థ్రిల్ ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండన ున్నాయట. ఈ సారి ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో 30 కోట్ల కంటే ఎక్కువ బిజినెస్ అవ్వొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే, ఈ బిజినెస్ దిల్ రాజుకు ఎంత వరకు లాభాలు తెస్తుందో చూడాలి. ఇటీవల దిల్ రాజు బ్యానర్ పెద్దగా విజయాలు నమోదు చేయలేకపోయింది. సంక్రాంతికి వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా మాత్రమే మంచి ప్రాఫిట్స్ ఇచ్చింది. ఇక గేమ్ ఛేంజర్ భారీ బడ్జెట్ సినిమాగా వచ్చి వందల కోట్లు పోగొట్టింది. అందుకే, చిన్న మధ్య తరహా సినిమాలతో దిల్ రాజు మళ్లీ ట్రాక్‌లోకి రావాలని చూస్తున్నాడు. హిట్ 3 లాంటి ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా ప్రస్తుతం ఆడియెన్స్‌కి బాగా కనెక్ట్ అయ్యే జానర్. ఈ సినిమాకు ముందు రెండు పార్ట్‌లు మంచి పేరు తెచ్చిన నేపథ్యంలో, ఈసారి మరింత మంచి బిజినెస్ అవుతుందనే నమ్మకంతో దిల్ రాజు ముందుగానే థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ సినిమా కంటెంట్ హిట్టయితే, ఈసారి మంచి లాభాలు వచ్చే ఛాన్స్ ఉంది. ఇక హిట్ 3 సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986